AP 4PG 19- 5- 2026 TUESDAYqxp_Layout 1 19-05-2026 10:17 AM Page 3

డ్రోన్ కెమెరాలతో ఒక ఆట ఆడుకుంటున్న చిచ్చరపిడుగు చిన్నారి చిన్న వయసులో అప్పేచెర్ల ఆశీక్ అయాన్

శింగనమల, మే 18 (అనంత ప్రభ)

శింగనమల మండల కేంద్రంలోని నివాసం ఉంటున్న అప్పేచెర్ల గౌస్ పీర్ తల్లి పేరు పార్వతి బాయ్ ఇరువురి దంపతుల కుమారుడు ఆశిక్ అయాన్ అతి చిన్న వయసులోనే టెక్నికల్ మైండ్తో డ్రోన్ కెమెరాలతో తనదైన శైలితో చిన్న వయస-్సలోనే ప్రతిభ కనబరుస్తూ నాలుగు సంవత్సరాల బాలుడు డ్రోన్ కెమెరా నిర్వహణలో అందరినీ,ఆశ్చర్యపరుస్తున్నాడు. గ్రామానికి చెందిన చిన్నారి తన తండ్రి సహాయంతో డ్రోన్ కెమెరాను నేర్చుకొని, ప్రస్తుతం ఆకాశంలో డ్రోన్ను సమర్థంగా ఎగరవేస్తూ వీడియోలు చిత్రీకరిస్తున్నాడు.

సాధారణంగా పెద్దవారే నిర్వహించే డ్రోన్ కెమెరాను చిన్నారి ఎంతో చాకచక్యంగా నియంత్రించడం చూసి గ్రామస్తులు ప్రశంసలు కురిపిస్తున్నారు. వివాహ వేడుకలు, గ్రామోత్సవాలు, ప్రకృతి దృశ్యాలను డ్రోన్ ద్వారా చిత్రీకరిస్తూ తన ప్రతిభను చాటుతున్నాడు.

చిన్నారి ప్రతిభను గుర్తించిన స్థానిక గ్రామ ప్రజలు అతడిని అభినందించారు. సరైన ప్రోత్సాహం అందిస్తే భవిష్యత్తులో సాంకేతిక రంగంలో మరింత

ఉన్నత స్థాయికి చేరుకుంటాడని వారు అభిప్రాయపడ్డారు.

తల్లిదండ్రులు మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచే టెక్నాలజీపై ఆసక్తి చూపుతున్నాడని, తన వృత్తిని పై ఆసక్తి చూపుతున్నాడని డ్రోన్ కెమెరా పనితీరును వేగంగా నేర్చుకున్నాడని తెలిపారు. చిన్నారి ప్రతిభ ప్రస్తుతం సోషల్ మీడియాలో కూడా ఆకట్టుకుంటోంది

పెరిగిన పెట్రోల్,డీజిల్ ధరలకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ భారీ నిరసన ర్యాలీ

ఆదోని, మే 18 (అనంత ప్రభ)

ఆదోనిలో ఈరోజు వైఎస్సార్సీపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సాయి ప్రసాద్ రెడ్డి ఆదేశాలపై జయ మనోజ్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రకాంత్ రెడ్డి, ఆదోని పట్టణ అధ్యక్షుడు బి.దేవా ఆధ్వర్యంలో పెరిగిన పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలకు నిరసనగా భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా సబ్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, జయ మనోజ్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, మహిళా స్టేట్ సెక్రటరీ శశికళ మాట్లాడుతూ ఎన్నికల ముందు "బాదుడే బాదుడు" అంటూ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు నిత్యావసర వస్తువుల ధరలను ఆకాశానికి ఎత్తిందని విమర్శించారు. రాష్ట్రంలో మద్యం సులభంగా దొరుకుతుంటే గ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరలు సామాన్యుడికి అందని స్థాయికి చేరాయని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం విఫలమైందని, మహిళలు,రైతులు,కార్మికులు,విద్యార్థులు,నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అమరావతి రియల్ ఎస్టేట్పై చూపుతున్న శ్రద్ధ ప్రజా సంక్షేమంపై లేదని ఆరోపించారు. ధరలు తగ్గిస్తామని చెప్పి మరింత పెంచడం దారుణమని, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ఎ-ొహన్ రెడ్డి హయాంలో అమలైన సంక్షేమ పథకాల వల్ల ప్రజలకు మేలు జరిగిందని, ఆరోగ్యశ్రీ పరిమితిని ₹25 లక్షలకు పెంచిన ఘనత జగన్కే దక్కుతుందని అన్నారు. ప్రస్తుతం పెట్రోల్పై ₹4,డీజిల్పై ₹3,వాణిజ్య గ్యాస్పై భారీగా ధరలు పెంచారని,వంటనూనె ధరలు కూడా విపరీతంగా పెరిగాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సన్నీ,శ్రీలక్ష్మి,మంజుల,లక్ష్మి,అడ్వకేట్ జీవన్,తబ్రేష్,నగరూర్ చంద్రారెడ్డి,

వెంకటేశ్వరరెడ్డి, నర్సింలు, ఏసోబు,ఇర్ఫాన్ భాషా,దినేష్,హరి,అనిమేష్,అశోక్,ఆర్వీ బాబు,పూర్ణ, సాంబ,వెంకీ,పరిగెల నారాయణ,ఉచ్చిరప్ప,వీరేష్,రంగస్వామి, దేవదాస్,భవాని,ఎరికల రమేష్,ఎరుకల వెంకటేష్,చంటి,కిట్టు,బాలాజీ,రెహ్మాన్,చలపతి,అబూబక్కర్,యాసిన్ భాషా,బాబా ఫక్రుద్దీన్,గణేష్,చిన్న వీరప్ప,వీరన్న, కుప్పయ్య,దానం,రాయనగర్ ఈరన్న,రైల్వే ఈరన్న,ఆరెకల్ నాగరాజ్,రాముడు,చాంద్ భాషా,ఉప్పర నారాయణ,గాజుల నాగరాజ్,అనిల్,సందీప్, గుండా కామప్ప,సోమలింగ,కోటిరెడ్డి,సైఫుల్లా, ఏజాస్,మాలిక్,గోవిందు తదితరులు పాల్గొన్నారు

శైలజనాథ్ వ్యక్తిగత విమర్శలు వద్దు సమస్యలు ఉంటే ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ దృష్టికి తీసుకురండి

సమస్య పరిష్కారానికి కృషి చేస్తుంది శింగనమల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు

శింగనమల, మే 18 (అనంత ప్రభ)

శింగనమల మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శింగనమల మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గోరట్ల మారుతి నాయుడు మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ గత మూడు రోజుల నుంచి శింగనమల వైసీపీ సమన్వయకర్త శైలజనాథ్ తాగునీటిపై అవాకులు చవాకులు పేలడం పద్ధతి కాదని మొన్న శైలజనాథ్ పర్యటిస్తూ కొన్ని గ్రామాలలో ప్రజలలో భయాందోళనలు సృష్టించడానికి వైసిపి ప్రయత్నిస్తుందని తాగునీటి సమస్య పరిష్కారానికి గౌరవ శాసన సభ్యురాలు బండారు శ్రావణిశ్రీ. ఎమ్మెల్యే.నిరంతరం కృషి చేస్తున్నారు అని ఆరు మండలాలలో ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య ఉందని ఎమ్మెల్యే. దృష్టికి తీసుకెళ్లిన వెంటనే గంటల వ్యవధిలోనే సమస్యని పరిష్కరిస్తున్నది మీకు కనిపించలేదా వైసీపీ నాయకులారా దేశవ్యాప్తంగా ఇంధన కొరతతో కొరతతో పెట్రోల్ డీజిల్ పెరిగితే ఈరోజు రోజు హంగామా చేస్తున్నారు 2019 నుంచి 2024 వరకు 27 రూపాయలు 13 పైసలు పెంచినప్పుడు నీకు పెంచినప్పుడు మీకు కనిపించలేదా శైలజనాథ్ అప్పుడు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు కదా అప్పుడు ఎందుకు ధర్నా చేయలేదు ఎక్కడికెళ్లావ్ 2004 నుంచి 2014 వరకు నువ్వు అధికారంలో ఉన్నావే అప్పుడు 33 రూపాయలు ఉన్న పెట్రోలు 73 రూపాయలకు పెరిగినప్పుడు మీకు కనిపించలేదా మీకు మన భారతదేశమంతా ఇంధనం సమస్య ఉండడం వల్ల గౌరవ ప్రధానమంత్రి పిలుపుమేరకు మా గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు.మా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నందమూరి తారక రామారావు

జన్మదిన పురస్కరించుకొని 44వ మహానాడు కార్యక్రమంలో ఘనంగా నిర్వహించుకునేవాళ్ళం కానీ అలాంటి కార్యక్రమాన్ని కూడా మేము వాయిదా వేసుకొని ఆన్లైన్ పద్ధతిలోనే నిర్వహించాలని మా నాయకుడు పిలుపుమేరకు

మేము ఆచరిస్తున్నాం మీకు భారతీయ పౌరునిగా మీకు బాధ్యత లేదా అని తెలియజేస్తున్నాం వెన్నుపోటు వెన్నుపోటు అంటున్నావు గతంలో తమరు ఏ పార్టీలో ఉన్నారో మీకు తెలియదా ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో కూడా ఆలోచించండి 2024 ముందు తెలుగుదేశం పార్టీ నాయకులు చుట్టూ ఎమ్మెల్యే టికెట్ కావాలని తిరగడం మర్చిపోయారా విమర్శ చేయడం పద్ధతి కాదని మరోసారి విమర్శలు చేసేటప్పుడు ప్రజలకు ఉపయోగపడే సలహాలు ఇవ్వండి మా గౌరవ శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ స్వీకరించి పరిష్కారానికి గంటల వ్యవధిలోని పరిష్కరిస్తారు గౌరవ శాసనసభ్యులు వారు జల జీవన్ మిషన్ కింద నియోజకవర్గానికి 44 కోట్ల 47 లక్షల రూపాయలు మంజూరు చేశారు ఆ ఘనత మా బండారు శ్రావణిశ్రీ దక్కుతుందని మేము తెలియజేస్తున్నాం అంతేతప్ప అభివృద్ధి అంటే తెలుగుదేశం తెలుగుదేశం అంటే బండారు శ్రావణి శ్రీ అంతే మా ఎమ్మెల్యే అభివృద్ధి మంత్రం ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ డైరెక్టర్ ఆదినారాయణ సింగల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మీనారాయణ మాజీ మండల పార్టీ కన్వీనర్ గుత్తా ఆదినారాయణ టిఎన్టియుసి రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాల నాగేంద్ర మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్ మాజీ సర్పంచులు అంజి రమేష్ కొయ్యగూర పెద్దన్న సురేంద్ర యాదవ్ ప్రకాష్ ఎర్రి స్వామి గోపాల్ తదితరులు పాల్గొన్నారు

తాడిపత్రిలో వైభవంగా నిర్వహించిన "మిస్ అనంతపురం 2026" ట్రెడిషనల్ ఫ్యాషన్ షో

తాడిపత్రి, మే 18 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ఫ్యాషన్ మరియు సాంస్కృతిక రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతూ "మిస్ అనంతపురం 2026" ట్రెడిషనల్ ఫ్యాషన్ షో మే 17న తాడిపత్రిలో అత్యంత ఘనంగా నిర్వహించబడింది. జిల్లాలో తొలిసారిగా నిర్వహించిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని ఎఫ్ ఎల్ ఎం ఏ పి సంస్థ ఆధ్వర్యంలో డైరెక్టర్ మరియు ఆర్గనైజర్ ఆషిక జన్నాడ సమర్థవంతంగా నిర్వహించారు. సంప్రదాయ సంస్కృతి, మహిళా ప్రతిభ, ఆత్మవిశ్వాసం మరియు ఫ్యాషన్ను ఒకే వేదికపై ఆవిష్కరించిన ఈ కార్యక్రమం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.

అనంతపురం జిల్లా నలుమూలల నుండి యువతులు ఈ పోటీలో పాల్గొనేందుకు భారీగా స్పందించారు. దాదాపు 300 మందికి పైగా కంటెస్టెంట్లు దరఖాస్తు చేసుకోగా, పలు దశల్లో నిర్వహించిన స్క్రీనింగ్ ప్రక్రియ ద్వారా 140 మందిని ఎంపిక చేశారు. అనంతరం జరిగిన సెమీఫైనల్స్లో 50 మంది ప్రతిభావంతులైన కంటెస్టెంట్లు ఎంపిక కాగా, వారిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 20 మంది గ్రాండ్ ఫైనల్కు అర్హత సాధించారు.

గ్రాండ్ ఫైనల్ కార్యక్రమం అత్యంత ఆకర్షణీయంగా సాగింది. పాల్గొన్న యువతులు సంప్రదాయ భారతీయ వేషధారణలో ర్యాంప్ వాక్ చేస్తూ తమ అందం, ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వం మరియు స్టేజ్ ప్రెజెన్స్ను అద్భుతంగా ప్రదర్శించారు. తెలుగు సంస్కృతి ప్రతిబింబించే సాంప్రదాయ దుస్తులు, ఆభరణాలు, క్లాసికల్ ప్రెజెంటేషన్లు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ప్రతి కంటెస్టెంట్ తన ప్రత్యేకతను చాటుకుంటూ పోటీకి మరింత గౌరవాన్ని తీసుకొచ్చారు.

ఈ పోటీలో "మిస్ అనంతపురం 2026" టైటిల్ను అనంతపురానికి చెందిన ఏపీ ఎస్ పి సి ఎల్ అసిస్టెంట్ ఇంజనీర్ మహేశ్వరరావు కుమార్తె మొనోజ్ఞ కైవసం చేసుకున్నారు. కళ్యాణదుర్గానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త జోసెఫ్ కిషోర్ కుమార్తె శైని ఫస్ట్ రన్నరప్గా ఎంపిక కాగా, అనంతపురానికి చెందిన ఎస్ జి టి టీచర్ రామాంజినేయులు కుమార్తె మానస తలారి సెకండ్ రన్నరప్గా నిలిచారు.

విజేతలకు కిరీటాలు, సాషెస్, మెమెంటోలు మరియు ప్రత్యేక బహు-మతులను డైరెక్టర్ చేతుల మీదుగా అందజేసి ఘనంగా సత్కరించారు. అదనంగా పాల్గొన్న ప్రతి కంటెస్టెంట్కు ప్రత్యేక టైటిల్స్ అందించి వారి ప్రతిభను గుర్తించారు. "బెస్ట్ ట్రెడిషనల్ లుక్", "బెస్ట్ ర్యాంప్ వాక్", వంటి విభాగాల్లో ప్రత్యేక అవార్డులు ప్రదానం చేయడం విశేషం.

ఈ కార్యక్రమానికి ప్రముఖ మోడలింగ్ మరియు ఫ్యాషన్ రంగ

నిపుణులు జ్యూరీ సభ్యులుగా వ్యవహరించారు. భవ్య శ్రీ, ఆర్ ఎస్ కె మోడలింగ్ ఏజెన్సీ సీఈవో శ కుంచాల రాకేశ్, ఎఫ్ ఎల్ ఎం ఏ పి డైరెక్టర్ ఆషిక జన్నాడ జడ్జిలుగా పాల్గొని కంటెస్టెంట్ల ప్రతిభను అంచనా వేశారు. గెస్ట్ ఆఫ్ హానర్గాఏజే పెడల్స్ అఖిల్ రెడ్డి హాజరై విజేతలకు అభినందనలు తెలియజేశారు. అలాగే రాకింగ్ డాన్స్ స్టూడియో కి చెందిన అశోక్ మాస్టర్ సపోర్టింగ్ పార్టనర్గా వ్యవహరించగా, ఎఫ్ ఎల్ ఎం ఏ పి ఆపరేషన్ హెడ్ అశోక్, కంటెస్టెంట్ల తల్లిదండ్రులు, ఫ్యాషన్ రంగ ప్రముఖులు మరియు పలువురు అతిథులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కార్యక్రమంలో స్టేజ్ డిజైన్, లైటింగ్, మ్యూజిక్, కొరియోగ్రఫీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతి ప్రదర్శనను ప్రొఫెషనల్ స్థాయిలో రూపొందించడం ద్వారా ఈవెంట్కు ప్రత్యేకమైన గుర్తింపు లభించింది. ప్రేక్షకుల హర్షధ్వానాలు, చప్పట్ల మధ్య కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో దాగి ఉన్న మహిళా ప్రతిభను వెలికితీయడం, య-ువతులకు ఫ్యాషన్ మరియు మోడలింగ్ రంగాల్లో అవకాశాలు కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్ర సా-్థయి మరియు జాతీయ స్థాయిలో మరిన్ని ఫ్యాషన్ ఈవెంట్లు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులు, డైరెక్టర్, కొరియోగ్రాఫర్లు, జడ్జీలు మరియు ఎఫ్ ఎల్ ఎం ఏ పి టీమ్కు పలువురు అభినందనలు తెలియజేశారు

గ్యాస్ సిలిండర్లపై అక్రమ వసూళ్లు "₹54 ఇస్తేనే సిలిండర్" అంటూ డెలివరీ బాయ్స్ దౌర్జన్యం

ఆదోని, మే 18 (అనంత ప్రభ)

ఆదోని మండలం బైచిగేరి గ్రామంలో గ్యాస్ సిలిండర్ల పంపిణీ సందర్భంగా అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారంటూ గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కో సిలిండర్పై ₹54 అదనంగా ఇవ్వాలని, డబ్బులు ఇస్తేనే సిలిండర్ ఇస్తామని డెలివరీ బాయ్స్ చెప్పినట్లు వినియోగదారులు ఆరోపించారు. డబ్బులు ఇవ్వకపోతే "ఎవరికైనా చెప్పుకోండి" అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో గ్రామ ప్రజలు డెలివరీ బాయ్స్తో వాగ్వాదానికి దిగారు. ఇదిలా ఉండగా గ్యాస్ సిలిండర్ డోర్ డెలివరీ విషయంలో ప్రభుత్వం ఇప్పటికే స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. పౌరసరఫరాల శాఖ నిబంధనల ప్రకారం 5 కిలోమీటర్ల లోపు వినియోగదారులకు ఉచిత డెలివరీ ఇవ్వాలి. 5 నుంచి 15 కిలోమీటర్ల వరకు గరిష్టంగా ₹20 మాత్రమే, 15 కిలోమీటర్లకు మించి ఉంటే ₹30 మాత్రమే రవాణా చార్జీగా వసూలు చేయాలి. అయితే బైచిగేరి గ్రామంలో ఈ నిబంధనలు పూర్తిగా ఉల్లంఘించి అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.



గ్యాస్ ఏజెన్సీ డెలివరీ ఏజెంట్లే ఈ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారా..? లేక డెలివరీ బాయ్స్ స్వయంగా దందా మొదలుపెట్టారా..? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ⚠ ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్యాస్ సిలిండర్లపై జరుగుతున్న అక్రమ వసూళ్లను అరికట్టి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా డోర్ డెలివరీ వ్యవస్థ అమలు చేయాలని బైచిగేరి గ్రామ ప్రజలు డిమాండ్

నూతన వధూవరులకు జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం తరపున అంబేద్కర్ చిత్రపటం అందజేత

మంత్రాలయం, మే 18 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం మంత్రాలయం మండలం రచ్చమర్రి గ్రామానికి చెందిన జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆదోని డివిజన్ ఉపాధ్యక్షులు సంగటి యోహేను మాదిగ మూడవ కుమార్తె సంగటి శారద వివాహం సునీల్తో నేడు మంత్రాలయంలోని రివేరా ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల్, జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జి హనుమన్న, వైఎస్సా-ర్సీపీ భూదూరు గ్రామ దళిత సీనియర్ నాయకులు మీనుగా జక్కయ్య తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం కులమతాలకు అతీతంగా ప్రతి ఇంటిలో దేవుళ్ల ఫోటోలతో సమానంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటం ఉండేలా కృషి చేస్తోందని తెలిపారు. సంఘం స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు మె-ుత్తం 2412 అంబేద్కర్ చిత్రపటాలను ప్రజలకు అందజేసినట్లు వెల్లడించారు. రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా ప్రతి ఇంటికి అంబేద్కర్ చిత్రపటాన్ని

అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం మండల అధ్యక్షులు గాడిమోడి నరసింహులు, జై భీమ్ ఎమ్మార్పీఎస్ఎంఎస్ఎఫ్ ఆదోని డివిజన్ అధ్యక్షులు కనకవీడు ఎర్రన్న, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల ప్రధాన కార్యదర్శి శవల శాంతిరాజు, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు చట్నీహళ్లి నరసింహులు, రచ్చమర్రి గ్రామ నాయకులు మోజెస్, శిఖామణి, రాజేష్, సురేష్, పూలచింత గ్రామ నాయకులు భాస్కర్, చంటి తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ను మర్యాదపూర్వకంగా కలిసిన కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ

అనంతపురం, మే 18 (అనంత ప్రభ)

అనంతపురంలో రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ను కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం,ప్రజా సమస్యలు,నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై చర్చించినట్లు తెలిపారు.అలాగే ప్రజలకు మరింత చేరువ-యేలా పార్టీ కార్యక్రమాలు చేపట్టాలని,నాయకులు సమన్వయంతో పనిచేయాలని అభిప్రాయపడ్డారు. ఈ భేటీ టీడీపీ శ్రేణుల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.